# అడుగులలో....?

రచన :
"కిశోర్"

మేడమీద కిటికీలోంచి ఆవెనుక కొబ్బరి యీనెల్లోంచి, మెల్లగా నడుస్తున్నాడు చంద్రుడు. ఒక్కొక్క కారుమబ్బు కదులుతోంటే అప్పుడప్పుడు వచ్చే చంద్రుని కిరణాలు—నిర్మలముఖంమీది అశ్రుబిందువులపైన జిలుగుజిలుగ్గా మెరుస్తున్నవి. ఏకధారగా కారుతున్న కన్నీటికాలువలు క్రమక్రమంగా తన దిండుని తడుపుతూవున్నవి.

గోడగడియారం పన్నెండు కొట్టింది. నిర్మల హృదయకోశంలో భళ్ళుమని యింకో నదికట్ట తెగిపోయింది.. ఇంచుమించుగా నాలుగయ్యేవరకూ యేడ్చియేడ్చి సోషిల్లి మెల్లిగా, మగతగా కనురెప్పలు మూసుకుంది. చేతిపటుత్వం సళ్ళటంచేత గళ్ మని గాలితోపాటు యెగిరిపోయింది టెలిగ్రాం కవరు.

తొలికోడి కూయటం అరంభించింది. డుబ్ డుబ్ మంటూ బుడబుక్కలాడు వీధివీధి తిరిగి అడుక్కుంటున్నాడు. మరోనిముషానికి—ఒక వృద్ధ కులీనుడు చిమ్మచీకట్లో బిచ్చమడుక్కుంటూ—

మనమా ... ... .. మనమా
మాయమాట విననోల్లకుమా
నీలో నాలో—ఆశాసుధలో ॥ఆ॥
కలదీ దుఃఖుల గాథల సరణిలో
ఆ సుఖజీవన భావగీతికలు ॥ మ ॥

గప్పున మెలకువవచ్చింది నిర్మలకి. బిచ్చగానికోసం మేడమెట్లు దిగాలని చీకట్లో పరుగెత్తుతోంది. టఫీల్ మని కొట్టుకుంది గోడ. ధనధనామంటు చక్కమెట్ల సందల్లో—ఝుంయ్ మంటు—తరలి, పొరలికొచ్చే రక్తాణువుల పరంపరలు, నిడుపాటి వంకరలు తిరిగిన కురులాదినుండి, పచ్చగా మెరుస్తూవున్న సుకుమార శరీరంవరకు—భయంకరమైన రంగుతో తడిపి కూచుంది రక్తం. నిస్పృహతో—తన్ను తాను తెలియక జాము ప్రొద్దెక్కేవరకు అదేస్థానంలో అంటుకుపోయింది నిర్మల.

యథాప్రకారంగా పదకొండయ్యాక అన్నంమూటతో తయ్యారయ్యింది దాసీ మల్లమ్మ. గేటుదాటేసరికి—భయంకరస్వరూప--దృశ్యాన్ని చూచి—అప్రయత్నంగా బరువైన కన్నీళ్లు తనుకూడా రెండుజారవిడిచింది. కొంచెంసేపయ్యాక చేదోడుచేసి మెల్లిగా మేడమెట్లన్నీ యెక్కించి, అన్నంమూట బల్లమీదుంచి చల్లగా జాఱుకుంది మల్లమ్మ. కానీ–ఆభోజనం కాళీచేసేవాళ్ళెవరు?

కొబ్బరిచెట్టుమీద గూళ్లుకట్టుకున్న ఉడతలు, మంచాలక్రింద, పెట్లసందున దాగున్న ఎలుకలు—మొత్తానికి పళ్ళెంలోని అన్నాన్నంతా సాయంత్రానికి కాళీచేసేవి.

*    *    *

కొబ్బరిచెట్టు యీనెల్లోంచి—దీనంగా, అమాయకంగా, జాలిగా, ఓదార్చుతూ, నవ్వుతూ నడుస్తున్నాడు, నిన్నటి చంద్రుడు మళ్ళీ. కిటికీలో తలపెట్టి యెడతెగని విచారంతో నిన్నటల్లేనే చూస్తోంది నిర్మల. అప్రయత్నంగా అదేసమయానికి భిక్షుగాడు మళ్ళీ తయ్యారయ్యాడు. నిర్మల హృదయంలో చెయ్యిపెట్టి కెలకరిస్తో నిన్నటిపాట, రానురాను రాగం గట్టిగా వినిపిస్తుంది.

ఈసారికూడా నిర్మలకి ఆవేశం ఆగలేదు. చేపల్లే చెంగుమని ఒక్కగంతువేసింది. కంటినిండా సంతోషకాలువలు వెల్లువలై ఒక్కమారుగా పొంగిపొరలి నదిపాయల్లే మారినై. చిమ్మచీకటిగావుంది. మెట్లుదిగేందుకు ద్వారమయినా

కనిపించడంలేదు. మామూలుగా పరిగెత్తే సమయంలో—పాపం. ఇంకేముంది, మళ్ళీ ఓ వుపద్రవం వచ్చిపడింది. మళ్ళీ పాతదెబ్బనే మెలుకువ వచ్చింది. ఎఱ్ఱగా భయంగా కారిపోతుంది రక్తం. కమండలంలోని నీళ్లు కాసిని జల్లి తనవొళ్ళో పెట్టుకున్నాడు. భిక్షు నిజంగా భిక్షే లేకపోతే నిర్మల జీవానికి భిక్ష పెట్టే ధాత యెక్కడ?

* * *

భిక్షు తన యిల్లుని ఒంటరిగాచేసి అప్పటికప్పుడే ఆరేళ్లయింది. భార్యపోయినచింతవొకటి. సుకుమారిబిడ్డ నిర్మల్ని పెంచేబాధ ఒకటి రెండూ కలిసి భిక్షుని బైటకినెట్టాయి. నిర్మల తన మామగారింటికి వెళ్ళాలని ప్రయాణంకట్టేసరికి—తనంతట తానేవచ్చిపడ్డాడు. మొన్న మొన్నటివరకు చదువు సంధ్యల్లో నిర్మల శాంతికి ఆవంతరాలేవీ అడ్డురాలేకపోయాయి. కానీ యీ వేసవికాలం యెందుకొచ్చిందా అనిపిస్తుంది నిర్మలకి. ఈ సెలవుదినాలు యేమంటూవచ్చాయో, ఆనాటినుంచి మామపోరు పడలేకపోయింది. పెళ్ళి—యిష్టంకాని పెళ్ళి—తన ప్రాణాన్నయినా యెదుర్కొంటుందిగాని మామతో పెళ్లంటే కల్లోకూడా వల్లనంది. ఓ అర్ధరాత్రి పద్మగారింటికి వచ్చేసింది. వాళ్లన్నంటే యెంతో ప్రీతి. కాదు. చాలా యిష్టంకూడాను. అతన్ని శరణువేడాలని—అవసరమయితే అక్కడే వుండాలనీ ఆపోహపడింది. పాపం!

తీరా ప్రయత్నించి ప్రియునికోసం పరిగెత్తితే—ఆయనకాస్తావూరెళ్ళాడు. ఇంట్లో—దాసి—మల్లమ్మ తప్ప యెవ్వరూలేరు. మొహమాటానికోసం యీ నాలుగురోజులనించి అక్కడే—ఆ మల్లమ్మ అదుపుల్లోనే—చవతితల్లి ప్రేమపాశాలల్లే చుట్టిముట్టిన, దాసీ దాక్షిణ్యాన్ని ఆసిస్తూ కాలంగడుపుతోంది.

మామమాత్రం! నోరుతెరిస్తే ప్రేవులు లెక్కిస్తాడు. నిర్మల జాడ నిముషంలో కనుక్కున్నాడు. వెంటనే వైరిచ్చాడు. "సత్యంగా వచ్చేస్తే నిన్నెవరేమీ అనరు. లేకుంటే...నీ..." అని ఆ కవరే అలాయెగిరిపోయింది. ఈమె హృదిలో మాత్రం అశాంతి అట్లాగేవుంది.

* * *

తల భారం అధికంగావుంది. నాన్నా! అని పిల్చేందుకూడా నోరు పెకలలేదు. శుష్కప్రయత్నంతో ఓ వేడినిట్టూర్పు నిశ్చంచలంగా జారిపోయింది. వేకువజాము. రోడ్డుమీది వెలుగులన్నీ ఒక్కసారి చీకటిసముద్రంలో మునిగిపోయాయ్. నిర్మల ఏమయిందో కనిపించలేదు. తెల్లవారింది. భిక్షుమాత్రం అట్లా పాడుకుంటూ పిచ్చాడయ్యాడు. ప్రతిదినం కోడికూతతోపాటు—నూనెగుడ్డ సాధుతో పాటు—నీలినీడల్లో నడుస్తూవుంటాడు.


## మదనకామేశ్వర లేహ్యము




బలవర్ధకమయినది. మేహము నిర్యాక, నిస్సత్తువ, శుక్లనష్టము, అతిమూత్రము, మొదలగు వాటిని హరించి, మిక్కిలి బలమును, వీర్యవృద్ధిని, భోగశక్తిని కలిగించుటలో అప్రతిహతమయినది.

2 డబ్బీలు చాలును.

20 తులముల డబ్బీ రు. 2-0-0

## రోజాపుష్ప లేహ్యము

మధురమయినది. మలబద్ధకమును ఖండించుటలో అమోఘమైనది. అజీర్ణము, గర్భవాయువు, మూలవ్యాధి, మొదలగు వాటిని హరించి కొలవిరేచనమును చక్కగా కలిగించును.

15 తు॥ డబ్బీ రు. 1-0-0 వి. పి. చార్జి ప్రత్యేకము.

అన్ని ఔషధముల క్యాటలాగు ఉచితం.

పి. సి. ఎ. అండు కంపెనీ,

ఆయుర్వేదసమాజం- పెరిదేపి, నెల్లూరుజిల్లా.